بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ نَحۡمَدُهٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِهِ الۡكَرِيۡمِ وَعَلٰی عَبۡدِهِ الۡمَسِيۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadzrat Khalifatul Masih V 17.04.2020 (Telugu)**

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి బద్రి అనుచరులలో ఒకరైన హజ్రత్ ముఆజ్ బిన్ హారిస్ రజియల్లాహ్ అన్‌హు గారి ప్రత్యేకతలు, విశిష్టతలు.**

**హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 17.04.2020 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ امّا بعد فاعوذ بالله من الشيطن الرجيم ـ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ـ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ـ الرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مَالِكِ يَوْمِ الدِّيْنِ ـ إِيَّاكَ نَعْبُدُ وَ إِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనా నంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి

బద్రి అనుచరులలోని హజ్రత్ ముఆజ్ బిన్ హారిస్ గురించి నేడు నేను ప్రస్తావింతును. హజ్రత్ ముఆజ్ అన్సార్‌లోని ఖజ్రజ్ తెగ శాఖ బనూమాలిక్ బిన్ నజ్జార్‌కు చెందినవారు. హజ్రత్ ముఆజ్ తండ్రి పేరు హారిస్ బిన్ రఫాఅ కాగా, తల్లి పేరు అఫ్రా బిన్తె ఉబైద్. హజ్రత్ ముఆజ్ మరియు వారి ఇద్దరు సోదరులు హజ్రత్ ఔఫ్, హజ్రత్ ముఅవ్విజ్ బదర్ యుద్ధములో పాల్గొనిరి. హజ్రత్ ఔఫ్, హజ్రత్ ముఅవ్విజ్ ఇద్దరు బదర్ యుద్ధములో అమరులైరి. కాని హజ్రత్ ముఆజ్ తర్వాత జరిగిన యుద్ధములన్నిటిలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొన్నారు. హజ్రత్ ముఆజ్ బైఅతె అఖ్బా ఊలా సందర్భమున విశ్వసించిన ఏనిమిది అన్సార్‌లో ఒకరు. ఇదే విధంగా బైఅతె అఖ్బా సానియాలో కూడ హజ్రత్ ముఆజ్ పాల్గొనిరి.

హుజూర్ అన్వర్ ఇలా తెల్పినారు: మా తాత హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ నాకు ఇట్లు తెలిపిరని సాలిహ్ బిన్ ఇబ్రాహీమ్ ఉల్లే ఖించారు. బదర్ యుద్ధములో నేను వరుసలో నిలబడి వుంటిని. నేను నా కుడి, ఎడమలను చూడగా పిన్న వయస్కులైన ఇద్దరు అన్సార్ బాలులు ఉ ండడంను చూశాను. వీరి కంటే ఎక్కువ వయస్కులు, బలవంతులు వున్నచో బాగుండునని నేను కోరుకుంటిని. ఇంతలోనే వారిలో ఒకడు నా చెయ్యి ఒత్తుతూ చిన్నాన! మీరు అబూజహల్‌ను గుర్తు పట్టగలరా? అని అడిగెను. అందుకు నేను నా కుమారుడా! అతనితోనీకేం పని? అని నేను అడిగితిని. అందుకు “అతడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను దూషించేవాడని నేను విన్నాను. ఎవరి హస్తములో నా ప్రాణమున్నదో అతని ప్రమాణముగా! నేను అతణ్ణి చూచినచో మాలో ఎవరి మరణము మొదట నిర్ణయించియున్నదో అతడు మరణించనంత వరకు నా చూపు అతనిపైనే యుండును” అని సమాధానమునిచ్చెను. అతని సమాధానము నన్ను ఆశ్చర్యపర్చెను. అంతలోనే మరల రెండవ బాలుడు నా చెయ్యిని ఒత్తుతూ అదే ప్రశ్న అడిగెను. కొద్ది సమయంలోనే అబూ జహల్ సైన్యంలో తిరుగుచుండగా నేను అతనిని చూచితిని. అప్పుడు నేను వారితో ఎవరిని గూర్చి మీరు నన్ను అడిగారో అతడు అక్కడ ఉన్నాడని చెప్పాను. నా మాట వినడమే ఆలస్యం వారిద్దరు తమ ఖడ్గములు తీసుకొని అతని వైపు పరుగెత్తి, అతనిపై దాడి చేసి అతనిని హతమార్చినారు. అనంతరం మహా

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని వారికి ఈ వార్తనందించారు. మీలో ఎవరు అతణ్ణి హతమార్చినారని వారు అడగగా నేను చంపితినని ఇద్దరు సమాధానమిచ్చిరి. మీరు మీఖడ్గములను శుభ్రము తూడ్చుకున్నారా? అని హుజూర్ (స) ప్రశ్నించగా, లేదని వారివురు బదులిచ్చారు. హుజూర్ (స) వారి ఖడ్గములను చూచి, మీరిద్దరే అతణ్ణి హతమార్చినారని తెలిపిరి.

ఈ సంఘటనను తెలుపుచు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు తఆలా అన్హు ఇట్లనిరి. అబూజహల్ పుట్టినప్పుడు కొన్ని వారాల వరకు ఒంటెలను దానము చేసి వాటి మాంసమును ప్రజలలో పంచిపెట్టబడెను. అతను జన్మించినప్పుడు డప్పుల చప్పుడుతో మక్కా మొత్తం మార్మోగెను. బదర్ యుద్ధములో హతమైనప్పుడు అతనిని 15 సం॥ల వయస్కులైన ఇద్దరు అన్సార్ యువకులు అతణ్ణి గాయపర్చిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్వూద్ ఇట్లు ఉల్లేఖించిరి. బదర్ యుద్ధము తర్వాత ప్రజలు తిరిగి పోతున్నప్పుడు మైదానములో పడి వున్న క్షతగాత్రులను చూచుటకు నేను వెళ్లితిని. నేను రణరంగములో తిరుగుతుండగా అబూజహల్‌ను గాయాలతో బాధపడుతుండగా నేను చూచితిని. నేను అతని వద్దకు చేరుకోగా అతడు నన్నుద్దేశించి ఇట్లనెను. ఇక నేను బ్రతకడం కష్టమే అనిపిస్తుంది. నువ్వు కూడ మక్కా వాడివే. నువ్వు నన్ను చంపి వేయాలని నేను కోరుతున్నాను. తద్వారా నా బాధ దూరమగును. నేను అరబ్బుల నాయకుడిని అనే విషయము నీకు తెలుసు. నాయకుల తల పొడుగాటి మెడతో నరికి వేయబడు ఆచారము అరబ్‌లో వున్నది. కావున నువ్వు నా మెడ పొడుగ్గా నరికి వేయాలని నేను ఆశిస్తున్నాను అని విన్న వించుకొనెను. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్వూద్ ఇట్లు తెలిపిరి. నేను అతని తల మెడ వరకే నరికితిని. నీ ఈ చివరి కోరిక కూడ పూర్తి చేయబడదని నేనతనికి చెప్పితిని. అబూజహల్ అంతము ఎంత దుర్భరమైనదో చూడండి. అతని తల జీవితములో ఎల్లప్పుడు పైకి లేచి వుండెడిది. కాని మరణించేటప్పుడు అది మెడ వరకే నరికి వేయబడెను. ఇలా అతని చివరి కోరిక కూడ తీర్చబడలేదు.

ఒక కథనము మేరకు హజ్రత్ ముఆజ్ రజియల్లాహు అన్హు బదర్ యుద్ధములో గాయ పడిరి. ఆ తరువాత వారు మదీనాకు చేరుకున్న తర్వాత ఆ గాయాలతోనే మృతి చెందిరి. మరొక వ్యాఖ్యానము ప్రకారము వారు హజ్రత్ ఉస్మాన్ ఖిలాఫత్ హయాం వరకు బ్రతికి వుండిరి. మరొక కథనము మేరకు వారు హజ్రత్ అలీ ఖిలాఫత్ కాలము వరకు బ్రతికి వుండిరి. హజ్రత్ అలీ మరియు హజ్రత్ అమీర్ ముఆవియహ్ మధ్య సంభవించిన సిఫ్ఫీన్ యుద్ధములో వారు హజ్రత్ అలీ తరపున యుద్ధములో పాల్గొనిరి.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెల్పినారు: ఇప్పుడు నేను గౌ॥ రానా నయీమొద్దీన్ తండ్రి గౌ॥ ఫిరోజ్దీన్ మున్షీ గారిని గూర్చి వివరించెదను. వీరు 9 ఏప్రిల్ 2020 తేదిన మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. రానా గారు 1934లో జన్మించారు. వీరి తండ్రి గారు 1906వ సం॥లో ఒక ఉత్తరము ద్వారా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బైఅత్ చేశారు. వీరి వివాహం కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులైన దౌలత్ ఖాన్ గారి మనుమరాలు సారా పర్వీన్ గారితో జరిగింది.నవంబర్ 1955 నుండి 11 మే 1959 వరకు అంతరంగిక రక్షకులకు సలహాదారులుగా కొనసాగారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అన్హు తఫ్సీర్ వ్రాసే క్రమంలో జాబే నఖ్ల ప్రాంతానికి వెళ్ళి, అక్కడ నెలల కొద్ది బస చేసేవారు. ఆ సమయంలో రానా గారికి రక్షణ సేవకుడిగా మరియు అక్కడ విద్యుత్ లేనందున

జనరేటర్ నిర్వాహకుడిగా, జనరేటర్‌కు డిజిల్ అందించునట్టి బాధ్యతలను నిర్వర్తించారు.

వీరు 1978వ సం॥లో అంతరింగిక రక్షణ సేవ నుండి వైదొలిగారు. ఆ తరువాత అక్కడి నుండి హడ్పా జిల్లాలోని సాహేవాల్‌కు వెళ్ళిపోయారు. సాహేవాల్ మస్జిద్‌లో మస్జిద్ సేవకుడిగా సేవలందించడం ప్రారంభించారు. ఆ మధ్య కాలంలోనే అనగా అక్టోబర్ 1984వ సం॥ సాహేబాల్‌లోని అహ్మదియ్య మస్జిద్ బైతుజ్జికర్ పై వ్యతిరేకులు దాడి చేశారు. వీరు గతంలో రక్షణ సేవకుడిగా డ్యూటి చేసినందున ఆ దాడి సమయంలో వీరు ఎంతో ధైర్యాన్ని ప్రదర్శిస్తూ వ్యతిరేకులకు సమాధాన మిచ్చారు. అందు వలన రానా నయీమొద్దీన్ గారితో పాటు 11 మంది పై వ్యాజ్యమును మోపారు. ఆ విధముగా రానా గారికి 26 అక్టోబర్ 1984 నుండి మార్చి 1994 వరకు దైవ మార్గపు ఖైదిగా జైలులో జీవించు భాగ్యం లభించినది.

తరువాత కాలంలో ఆ మిలటరి కోర్టులో వీరి వ్యాజ్యమును విచారించి, ఇల్యాస్ మునీర్ మురబ్బి సిల్‌సిలా మరియు రానా నయీమొద్దీన్ గార్లకు మరణశిక్షను ఖరారు చేస్తున్నట్లు తీర్పునివ్వడం జరిగింది. ఆ తీర్పును ప్రశ్నిస్తూ లాహెూర్ హైకోర్టులో అపీల్ చేయగా హైకోర్టు వీరిని మార్చి 1994లో విడుదల చేస్తున్నట్లు తీర్పునిచ్చింది. పత్రాల పరిశీలన తరువాత 19 మార్చి 1994లో వీరిని విడుదల చేశారు. ఖైదిగా ఉన్న సమయంలో పోలీస్‌లు వారిపై ఉద్దేశపూర్వకముగానే చాలా దౌర్జన్యముగా ప్రవర్తించారు. ఆ క్రమంలోనే నీవు మీ ఖలీఫాకు సెక్యూరిటిగా ఉన్నందున వారే ఇలా ముసల్మానులను చంపమని పంపించినారని బలవంతముగా వాగ్మూలము చెప్పించుటకు చాలా ప్రయత్నించారు. కాని వారి ప్రయత్నాలు ఫలించలేదు. రానా నయీమొద్దీన్ గారు జైలు నుండి విడుదల కాగానే 1994లో లండన్‌కు వలస వచ్చారు.

వీరు తమ జ్ఞాపకార్థం ఒక కుమారుడిని, నలుగురు కుమార్తేలను వదిలి వెళ్ళారు. వీరి కుమారుడు రానా వసీం అహ్మద్ వీరి నలుగురు కుమార్తేలు కూడ లండన్‌లోనే ఉంటున్నారు. వారి కుమారుడు ఈ విధముగా వ్రాసారు: నేను నా జీవితాన్ని అంకితం చేసినప్పుడు, నా అంకితం స్వీకరించిన తరువాత ఒక రోజు మా తండ్రి గారు నాతో ఇలా అన్నారు. ఇది చాలా పెద్ద బాధ్యత. ఎల్లప్పుడు తౌబహ్, అస్తఘ్‌ఫార్లు చేస్తూ నీ జీవిత సమర్పిత హక్కును పూర్తి చేయుటకు ప్రయత్నించుము. ఎవరైన బాధించినచో మౌనంగా అక్కడి నుండి వెళ్ళిపొమ్ము, ఎవరితో వాగ్వివాదం చేయకూడదు. అన్ని విషయాలను అల్లాహ్‌కు అప్పగించుము. సహనంను వహించుము, సహనశీలతను ఎన్నడు వీడకూడదు. అల్లాహ్ సహన శీలురలతోనే ఉండును. ఒక మిత్రుడి వలే నాకు నచ్చుజెప్పేవారు. మరల వారు ఇలా వ్రాసినారు: రబ్వాలో ఉన్నప్పుడు మా తండ్రి గారికి హజ్రత్ అమ్మాజాన్ గృహములో సేవ చేయు భాగ్యము కూడ లభించినది.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెల్పినారు: చివరిలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ గారు రానా గారికి వ్రాసిన ఒక ఉత్తరమును చదువి వినిపించెదను. "అభిమానంతో కూడిన నీ ఉత్తరము నాకు అందినది. గర్వించదగినట్టి దృఢ విశ్వాసపు ఉన్నత శిఖరంపై మీరు నిలబడి ఉన్నారు. దైవ జనులకు ఉన్నత స్థాయిని పొందుటకు ఇలాంటి కఠినమైన మార్గాల నుండి తప్పకుండా వెళ్ళవలసి ఉంటుంది. మీ అదృష్టాన్ని చూసినచో ఆశ్చర్యం వేస్తుంది. వృక్షము ఎల్లప్పుడు దాని ఫలముల ద్వారానే గుర్తించబడుతుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వృక్షానికి పచ్చని కొమ్మలు మీరు. తీయని ఫలములు మీరు. అల్లాహ్ తాలా మీమ్ములను వృధా చేయడు. జమాఅత్ సభ్యులందరు

దుఆలు చేస్తున్నారు. నా దుఆలు కూడ మీకు పుష్కలంగా గలవు. మీరు నా నూతన పద్యాన్ని కూడ విన్నారని ఆశిస్తున్నాను. అందులో మీకు మరియు మీలాంటి స్వచ్ఛత గలవారి ప్రియులకు సలాంలు, సందేశములు గలవు. అల్లాహ్ తన దేవ దూతల ద్వారా మీకు సహాయంను అందించుగాకా!, శత్రువుల పంజా నుండి మిమ్ములను విడిపించుగాకా! అల్లాహ్ మీ వెంటే ఉండు గాకా!.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెల్పినారు: అల్లాహ్ తాలా వారికి పరలోకంలో కూడ ప్రేమానురాగాలతో సత్కరించు గాకా!, తమ ప్రీయమైన వారి సన్నిధిలో చోటును ప్రసాదించు గాకా!. వారు నాకు నా బాల్యం నుండే తెలుసు. వారు మాతో చాలా ప్రేమగా వ్యవహరించేవారు. ఖలీఫాగా ఎన్నుకోబడిన తరువాత నా పట్ల వారి ప్రేమాభిమానలకు అవదులు లేకుండెను. అల్లాహ్ తాలా వారి పిల్లలను కూడ విధేయతతో వారి తండ్రి అడుగు జాడలో నడుచు అవకాశమును కల్పించుగాకా!, ఇన్షా అల్లాహ్ మరొక సందర్భములో వారి పరోక్ష జనాజ నమాజ్‌ను చదువించెదను.

చివరిలో మరల నేను ప్రస్తుతం వ్యాపిస్తున్నటు వంటి వ్యాధిని గూర్చి తెలుపదలు చుకున్నాను. కొందరు అహ్మదీయులు కూడ ఈ వ్యాధి భారిన పడ్డారు. వారి కొరకు కూడ దుఆలు చేయండి. అల్లాహ్ తాలా అందరికి సంపూర్ణ స్వస్థతను కల్గించుగాకా!, మనకు కూడ తన ప్రీతికరమైన మార్గములో నడుచు అవకాశాన్ని కల్పించు గాకా!, సరైన విధముగా మనకు ప్రార్థనల హక్కులను, దేవుని దాసుల హక్కులను చెల్లించు భాగ్యమును కల్పించుగాకా!, సాధ్యమైనంత త్వరలో ఈ వ్యాధిని మన నుండి దూరం చేయుగాకా!, ప్రపంచీకులకు కూడ బుద్ధిని, జ్ఞానాన్ని ప్రసాదించుగాకా!, వారు కూడ ఏకేశ్వరుడిని గుర్తించుదురు గాకా!, దేవున్ని ఆరాధించుదురు గాకా!, ఏకేశ్వరత్వంను అర్థం చేసుకొందుర గాకా! అల్లాహ్ తాలా అందరిని కరుణించుగాకా!.

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ
اَعْمَالِنَا مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ وَاَشْهَدُ اَنْ لَّا اِلٰهَ اِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَاَشْهَدُ اَنَّ
مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ. عِبَادَ اللّٰهِ رحمكم الله اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِى الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ
وَالْمُنْكَرِ وَالْبَغْيِ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ فَاذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
|---|---|
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |